


# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 23-11-2025 పేజీలు : 12


వరంగల్ : పంచాయతీ ఎన్నికలకు త్వరలోనే నోటిఫికేషన్ రానున్నది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తు మొదలైంది. పాత పద్ధతిలో 50 శాతం కోటా మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేయడమే కాకుండా ఆదివారం సవరణతో కూడిన తుది ఓటర్ జాబితా వెల్లడి కానున్నది. పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో జిల్లా పల్లెల్లో ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన ఆశావహుల హడావుడి జోరందుకుంది. ప్రభుత్వం డిసెంబరులో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే విధంగా చురుకుగా ఏర్పాట్లు చేస్తోంది. వివిధ రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టడంతో పల్లెల్లో రాజకీయ సందడి మొదలైంది. పంచాయతీ ఎన్నికల్లో పదవులు కైవసం చేసుకోవాలని ఆశతో ఉంటే గ్రామాల్లో మంత్రి తుమ్మల మాటలతో మరోసారి ఏకగ్రీవ పంచాయతీల చర్చకు దారితీసింది. గత ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవ ఆశలు ముందుకు తీసుకొచ్చింది. వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిషత్, పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా పల్లెలు సజావుగా అభివృద్ధి చెందుతాయని, ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం రూ 10 లక్షలు ప్రోత్సాహం ఇస్తుందని వెల్లడించారు.

# పంచాయతీలకు నజరానా..



- అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్
- 50 శాతం రిజర్వేషనులు మించకుండా జీవో
- ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాతీలకు 10 లక్షలు
- ప్రకటించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



## హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఇనగాల

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించడం జరిగింది. వారికి హన్మకొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హనుమకొండ జిల్లాలో జరిగే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని నాపై నమ్మకంతో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు

## మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇంటింటికి ఇందిరమ్మ చీరలు పంపిణీ
- ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

10 లో..



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** ఇటీవల నవంబర్ 18న వరంగల్ ఓ సిటీ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పర్వతగిరి మండలంలోని గుంటూరుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బానోత్ దీపిక 9వ తరగతి విద్యార్థిని అత్యున్నత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల పి ఈ టి మన్నెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పోటీలు పెద్దపల్లి జిల్లా నంది మేడారం లో నవంబర్ 26 నుండి 28 వరకు జరిగే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు సాంబయ్య , ఆనంద మోహన్ రావు, బొల్లం రాజు,రాజేంద్రప్రసాదు , గోపాల్ రావు, సత్యనారాయణ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ వార్షికోత్సవ వార్షిక మహాసభకు 25,000 విరాళం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఈనెల 26 ,27 ,28 తేదీలలో నిర్వహించుకోనున్న దుర్గమ్మ వార్షి కొత్సవ వార్షికఉత్సవాలకు గానురాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం గ్రామస్తుల, దుర్గమ్మ కమిటీ వినతి మేరకుదుర్గమ్మ పండుగ ఉత్సవాలకు 25,000 రూపాయలు సహాయం అందించిన ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఆ తల్లి దుర్గమ్మకరునా కటాక్షాలు గ్రామ ప్రజలందరికీ పైన ప్రసరింప చేయాలని ఆయన ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ గుడి కమిటీ చైర్మన్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పులి సోమయ్య గౌడ్ బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన పట్టాలకు స్థలం కేటాయించాలి




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు గత ప్రభుత్వ ఆయాంలో 37 మందికి పట్టాలు అందించడం జరిగిందని వాటికి తక్షణమే స్థలాలు కేటాయించాలని పట్టాలు పొందిన జర్నలిస్టులు శనివారం కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ పట్టాలు తీసుకొని మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతూ స్థలాల కేటాయించాలని వేడుకున్నప్పటికీ వాయిదాలు వేస్తూ పట్టించుకోవడం లేదనీ, వారి నిర్లక్ష్యంతో మాకు నేటికీ ఇంటి స్థలాలు కేటాయించలేదని వాపోయారు. దీంతో 37 మందిని సమిష్టి నిర్ణయంగా కలెక్టరేట్ సమీపంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించామన్నారు. ఈ మొదటి రోజు దీక్షలకు టీఎస్ జేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంతోష్ ,దోమ్మటి రవీందర్లు మద్దతు పలికారు. ఈ దీక్షలో పట్టాల తీసుకున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జనగాం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చేస్తున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను శనివారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. తుదిదశ పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతాపరంగా రాజీపడకుండా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంట అభివృద్ధి ప్రజలకు విశ్రాంతి, వినోదంతో పాటు అందమైన పర్యావరణాన్ని అందించేందుకు తోడ్పడుతుందని, మున్సిపాలిటీ స్థాయి పర్యావరణ అభివృద్ధికి ఇది ముఖ్యమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీ.ఇ., ఏ.ఈ.లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ ధూపదీప నైవేద్య పథకానికి అర్జీ పెట్టిన పూజారి



**వెంకటాపురం,నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి ధూప దీప నైవేద్య పథకానికి గుడి మెయింటెనెన్స్ కొరకు నిధులు మంజూరు చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సహకారంతో దేవాదాయ,ధర్మదాయ శాఖ అదనపు కమిషనర్ కు ఆలయ పూజారి అర్జీ పెట్టడం జరిగింది. మారుమూల ప్రాంతంలోని పురాతనమైన ఈ ఆలయానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆలయ ధూప దీప నైవేద్యానికి నిధులు అందించడం సంతోషకరమని వెంకటాపురం మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## వందేమాతర గీతం ఈ నాటికి 150 ఏళ్లు పూర్తి



**వరంగల్ తూర్పు నవంబర్22 ప్రజాజ్యోతి:** వందేమాతర గీతం ఈనాటికి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సర కాలం పాటు వందేమాతర గీతాన్ని పూర్తి గా నాలుగు చరణాలు పడాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో వరంగల్ నగర మాజీ మేయర్ డాక్టర్ టీ.రాజేశ్వరరావు వందేమాతర గీతాన్ని వీనస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి గీతాన్ని ఆలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం వదిలి వెళ్ళిన తర్వాత వందేమాతర గీతాన్ని ఆలపించి భారతదేశ ఆవున్నతుని చాటుకున్నారని ఎందరో మహానుభావులు అని అన్నారు. తర్వాత కాలంలో వందేమాతర గీతం ఒక చరణానికి పరిమితమైందని ఈ గీతం నాలుగు చరణాలతో కలిసి ఉందని రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ గీతాన్ని పూర్తిగా నాలుగు చరణాలతో ఆలపించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఘంటాపదంగా చెప్పారు. అనంతరం విద్యార్థులక స్వీట్ల తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 22):** మండలంలోని పర్లపల్లి గ్రామంలో ఐకెపి జీవనజ్యోతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ రఫీ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని రైతులు విక్రయించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర, బోనస్ అందజేస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, ఎంపిడిఓ సురేందర్, ఏపీఎం జే. రమాదేవి, ఏ ఈవో అభిలాష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సతీష్, లింగయ్య,సీసీ బి. శ్రీనివాస్ గ్రామ సంఘం అధ్యక్షురాలు సునీత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అకుతోట కుమారస్వామి, జిల్లా నాయకులు తక్కల్ల పల్లీ రాజు,గాజుల మల్లయ్య, క్యాతరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య



**చిట్యాల( ప్రజా జ్యోతి)నవంబర్22,** అప్పుల బాధతో మండలంలోని చింతకుంట రామాయపల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రవీందర్(45) మరణించాడు మృతుని కుమార్తె అబ్బెంగుల శ్రీలత పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. గత రెండు సంవత్సరాలుగా తన వ్యవసాయంలో పంట దిగుబడి రాక అప్పులు పెరిగిపోవడం తో పాటు భార్య అనారోగ్యం బారిన పడడంతో మనస్థాపానికి గురిచింది ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్న క్రమంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు కుమార్తె మృతుడిఫిర్యాదు మేరకు ఎస్సై 2 హేమ లత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నిరుపేద కుటుంబానికి బతుకు (నెక్ ఎగ్ కార్ట్) బండి పంపిణి



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో గాడిపెల్లి యాకేశ్వరి కుటుంబానికి శనివారం ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ఆధ్వర్యంలో నెక్ ఎగ్ కార్ట్ బండి పంపిణి చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఈ ట్రస్ట్ తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇరు పార్టీల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి ఏఈ గా కుంట శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ



**రాయపర్తి నవంబర్ 22 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏఈ పెద్ది రవళి ఇటీవల సెలవులో వెళ్లడం వలన నూతన ఏ ఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన,కుంట శ్రీధర్. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ డి ఈ నటరాజ్ పాల్గొనగా ఆయన ఆయన ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలోసంగెం ఏఈ అశ్విన్ సబ్ ఇంజనీర్ తాజుద్దీన్, విక్రమ్ %ంశ్రీఱ% బి రాజయ్య %శ్రీఱ% కిషన్%వాఎ% వెంకన్న, ప్రభాకర్ రవీందర్, భీమ ప్రవీణ్ మహేష్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మానవత్వం చాటుకున్న బీసీ సంఘం నేతలు**

**వెంకటాపురం,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో గత పది సంవత్సరాల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మూడు రోజుల క్రితం చనిపోయిన ఇర్ప హరీష్ నిరుపేద ఆదివాసి కుటుంబానికి శనివారం ఆ గ్రామంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ లు బాధిత కుటుంబానికి దశదిన కర్మల ఖర్చు నిమిత్తం రూ.3వేలు 25 కేజీల బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యూత్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అండర్ గ్రౌండ్ లో పైపులలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- వరంగల్ డి మార్ట్ వద్ద చెత్త తొలగింపు పరిశీలన**

**- పోచమ్మ మైదాన్ వద్ద కొనసాగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించిన మేయర్**

**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** అండర్ గ్రౌండ్ లోని పైపులలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ పరిధి డి మార్ట్ ప్రాంతం వద్ద, పోచమ్మ మైదాన్ వద్ద పైప్ లైన్ ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ డీ మార్ట్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ లో ఉన్న పైప్ లలో చెత్త చెదారం పేరుకుపోయి మురికి నీరు బయటకు వెళ్లలేక రోడ్డు మీద డ్రైనేజీ నీరు ప్రవహించడం తన దృష్టికి రావడం జరిగిందని ఇట్టి సమస్యకు పరిష్కారం చూపడానికి వీలుగా ఆ ప్రాంతంలో భూమి లోపల ఉన్న పైప్ లలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి పరిష్కారం చూపడానికి హైదరాబాద్ నుండి బృందాన్ని పిలిపించి యంత్రాల ద్వారా తొలగింపు చేపడతారని అన్నారు. పైపుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగిస్తారని దీని వల్ల భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తవని అండర్ గ్రౌండ్ లో గల పైపుల లో ఉన్న చెత్త ను తొలగించడానికి వరంగల్ ప్రాంతం లో దశల వారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ అన్నారు. దేశాయిపేట ఫిల్టర్ బెడ్ నుండి



పోచమ్మ మైదాన్ ప్రాంతంలో తరచుగా లీకేజీ లు ఏర్పడడానికి 1950 సంవత్సరంలో వేసిన పైప్ లైన్ కారణం అని, ఒకచోట లీకేజీ అరికట్టగానే ఇదే ప్రాంతంలో మరో లీకేజీ లు ఏర్పడుతున్నాయని ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో లీకేజీ ల సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, డిఈ సతీష్, ఏఈ లు హబీబ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు ఘన సన్మానం

**నల్లబెల్లి/నవంబర్ 22( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న హరిక, మహాలక్ష్మి, అక్షితలు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలైన రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లలో తొలి మూడు స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా పి ఆర్ టి యు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఇదే పట్టుదలతో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవం తేవాలని సూచించారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా మార్గనిర్దేశం చేసిన ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.కార్యక్రమంలో పి ఆర్ టి యు టీ.ఎస్ రాష్ట్ర బాధ్యులు లడే రవీందర్, డి.శ్రీధర్ బాబు, పురం బద్రీనాథ్,



జిల్లా బాధ్యులు కే.నాగరాజు, శనిగరం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు ఏ.పద్మజ, బి.ప్రమీల, కే.భారతి, జి.రజిత, బి.మల్లల్ రావు, ఎన్.ప్రశాంత్, ఏ.రాము, బలరాం నాయక్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో అజొల్లా అనాబినా వినియోగం రైతులకు లాభదాయకం

**మండల వ్యవసాయ అధికారి రజిత బన్న**



**నల్లబెల్లి/నవంబర్ 22(ప్రజాజ్యోతి):** వరి సాగులో అజోల్లా. అనాబీనా వినియోగం రైతులకు లాభదాయకమని నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారి రజిత బన్న తెలిపారు శనివారం ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ నత్రజని, సేంద్రియ కర్బనం, పొటాషియంను సహజరీతిలో అందించగల అధిక విలువ గల జీవన ఎరువు అజోల్లా.అనాబీనా వినియోగాన్ని రైతులు పెంపొందించుకోవాలని సూచించారు, నీటిమీద తేలియాడే ఫెర్న్ జాతికి చెందిన చిన్న మొక్క అజోల్లా, దానిలో నివసించే అనాబీనా సైనోబాక్టీరియా సహకారంతో వాతావరణ నత్రజనిని స్థిరీకరించి వరి పంటకు అందుబాటులో ఉంచుతుంది. రసాయన నత్రజని వినియోగాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు భూమి భౌతిక గుణాలను, భూసారాన్ని పెంపొందించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అజోల్లా పెరుగుదలకు తక్కువ ఉష్ణోగ్రతలు, తగినంత నీటి నిల్వ, భాస్వరపు పోషకం సమృద్ధిగా ఉండే పరిస్థితులు అనుకూలమని రైతులు గమనించాలన్నారు.వాడే విధానంవరి నాటిన వారం తర్వాత ఒక ఎకరానికి సుమారు 200 కిలోల అజోల్లాను పొలంలో వదిలిపెట్టాలని రజిత బన్న సూచించారు.15.20 రోజుల వ్యవధిలో నీటిపై విస్తరించి పెరిగిన అజోల్లాను నీటిని తొలగించిన తర్వాత 3.4 రోజుల్లో కుళ్ళిపోవడంతో పంటకు అవసరమైన నత్రజని, ఇతర పోషకాలు విడుదలవుతాయని తెలిపారు.అవకాశమున్న రైతులు అజోల్లాను పచ్చిరొట్ట ఎరువుగా ప్రత్యేకంగా పెంచి దమ్ములో కలుపుకోవడం ద్వారా భూసార పెరుగుదల మరింతగా ఉంటుందని చెప్పారు.పశుసంవర్ధకులకు అదనపు లాభం చిన్న తొట్టెల్లో అజోల్లాను పెంచి, ఎండబెట్టి పొడి రూపంలో పశువుల మేతలో కలిపి తినిపిస్తే పాల ఉత్పత్తి పెరుగుదలలో మంచి ఫలితాలున్నాయని ఏవో రజిత బన్న తెలిపారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సహకరించిన మీడియా మిత్రులకు సన్మానం

**-అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుంది**

**-జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22 ( ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి నిరుపేద కి అందించే ప్రక్రియ లో మీడియా రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు, జల సంచాయ జన భగీదరి 1.0 పురస్కారంలో భాగంగా జాతీయస్థాయిలో జనగామ జిల్లాకు ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించే ప్రతీ సంక్షేమ పథకం ప్రతి గడప కి చేరవేయడం లో మీడియా పాత్ర చాలా విశేషం గా ఉంటుందన్నారు జిల్లాలో ఏ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన సహకరిస్తు క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరే వేసి ఆ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వివిధ ప్రచార సాధనల ద్వారా మీడియా వారు సహకారం ఇవ్వడం వల్లేదేశ, రాష్ట్ర స్థాయి లో జిల్లాకి అవార్డులు వస్తున్నాయన్నారు కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ జనగామ జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్న కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీ ఓ వెంకన్న, డిపిఆర్ఓ పల్లవి ,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నూతన శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్**



**పాలకుర్తి నవంబర్ 22 / ప్రజా జ్యోతి/** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు. మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో శనివారం నిర్వ హించిన కార్యకర్తల సమావేశంలో నవీన్ మాట్లాడుతూ నిన్న ముత్తరం,వల్మిడి గ్రామంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు అన్ని బిఆర్ఎస్ హయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్థాపన చేసిన పనులేని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలను మరొక్కసారి మోసం చేయడమే అని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలని తెలిపారు. యూరియా బస్తాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దురదృష్టకరమని తెలిపారు. మాజీ మంత్రి దయాకర్ రావు కోట్లాది నిధులు తెచ్చి నీయొక్క వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఫోటోలకు ఫోజులిచ్చడం నాయకత్వ లక్షణం కాదని అభివృద్ధి చేసి చూపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మ న్ బొబ్బల అశోక్ రెడ్డి కడుదుల కరుణాకర్ రెడ్డి,పాము శ్రీను బానోత్ మహేందర్,దొంతమళ్ళ గణేష్,కళింగరావు,కత్తి సైదులు,గూడ దామోదర్,కోలా నారాయణ, లకావత్ వెంకట్ నాయక్, బానోత్ సురేష్ నాయక్ఎండీ రాజ్ మహమ్మద్,పంగసైదులు,సోమన్న, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తిని తరాలకు అందించే బాధ్యత మనందరిది

**-బీజేపీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్**



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 22:** వందేమాతరం గేయం రచించబడిన 150 ఏళ్ల సందర్భంగా రేగొండ మండలంలో దేశభక్తి జ్వాలలను రెచ్చగొట్టేలా ప్రత్యేక కార్యక్రమం జరిగింది.బీజేపీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులతో కలిసి చిట్యాల రోడ్ సెంటర్ వద్ద స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ పార్లమెంట్ కో%-%కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు మాట్లాడుతూ, "వందేమాతరం కేవలం గేయం మాత్రమే కాదు, భారత స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మస్థైర్యానికి నాంది. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు రణనినాదంలా మారిన ఈ గేయం, బ్రిటిష పాలనను సైతం గడగడలాడించింది. భారతీయుల నోట మంత్రంలా పలికిన వందేమాతరం పలికితే జైళ్ల పాల్జేసిన రోజులు ఉన్నాయి. ఆ గేయంలో ఉన్న శక్తి ఈ రోజూ ప్రతి భారతీయుడిలో దేశభక్తిని నింపుతుంది"అని అన్నారు.శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన ఈ అమరగేయాన్ని భావితరాలకు ఘనంగా పరిచయం చేయడం మన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ,తరాలకు వందేమాతరం గేయ స్ఫూర్తిని చేరవేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తాం. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం పార్టీ ధ్యేయం అని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, నాయకులు మేకల సాంబరెడ్డి, బూత్ అధ్యక్షులు దొంగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పడిపూజలో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల నవంబర్ 22 ప్రజాజ్యోతి న్యూస్ :**



మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలోనిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన చుక్క సతీష్ గౌడ్ గత 18 సంవత్సరాలుగా చలికాలంలోనిర్వహించే అత్యంత కఠినమైన అయ్యప్ప దీక్షణ చేపట్టి నిష్టగా నియమ నిబంధనలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మండలంలో ప్రజలు భక్తి పారవశంతో,సుఖశాంతులతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శివాలయం గుడి చైర్మన్ వంగ ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు,కోయల చిరంజీవి,వంగ కుమారస్వామి,రవి, విజేందర్,కృష్ణమూర్తి, సారయ్య,లక్ష్మణ్, రఘు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల అలజడి

**దాదాపు రెండేళ్లుగా ఆశఆవాహుల ఎదురుచూపు**




**ఖానాపూర్/నవంబర్ 22(ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికలపై ఖానాపూర్ మండల వ్యాప్తంగా ఎన్నికల అలజడి మొదలైంది. సుమారు రెండు సంవత్సరాల నుంచి వాయిదా పడుతూ వస్తున్న పంచాయతీ ఎన్నికలు , మరికొద్ది రోజుల్లో వెలువడనున్న తాజా నోటిఫికేషన్ తో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం మొదలు కాబోతోంది. గత ఎన్నికల్లో మండలంలో అప్పటి అధికార టిఆర్ఎస్ పార్టీ ఏకపక్షంగా మొత్తం 20 పంచాయతీల్లో 19 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. అందులో ప్రధానంగా ఖానాపూర్ మండల కేంద్రం కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్ళింది. ఈ ఎన్నికల్లో మండలంలో ఒక గ్రామ పంచాయతీ సంఖ్య పెరిగి మొత్తం 21కి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో రాబోతున్న సర్పంచ్ ఎన్నికలలో అన్ని పార్టీల నాయకులు మండలంలో తమ పట్టు నిలుపుకునేందుకు సర్వశక్తులు వడ్డడానికి సిద్ధంగా ఉన్నారు. అధికార కాంగ్రెస్, ప్రస్తుత బిఆర్ఎస్ తో పాటు బీజేపీ పార్టీ నాయకులు ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామస్థాయిలో రసవత్తరంగా జరిగే సర్పంచ్ ఎన్నికల క్షేత్రంలో తలపడి ఎవరు పట్టు సాధిస్తారన్న ఉత్కంఠ మరి కొద్ది రోజుల్లో తేలనుంది.

# పోస్టల్ సేవలు వినియోగించుకోండి

**- ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పోస్టల్ సేవలను ఇన్సూరెన్స్ వ్యవస్థను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉన్న ఇన్సూరెన్స్, సేవింగ్స్, పోస్టల్ బ్యాంకింగ్ పేమెంట్, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్స్ డిపాజిట్లు, సీనియర్ సిటిజన్స్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పరంగా ప్రజలకు పారదర్శికంగా సేవలందించే ఉత్తమ సేవలు పోస్టల్ సేవలని అన్నారు. కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముదురుకోల రమేష్ పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ పది లక్షల రూపాయలది తీసుకొనగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రిసిప్ట్ అందజేశారు ఈ కార్యక్రమంలో వరంగల్ సబ్ డివిజన్ పోస్టల్ ఉత్తమ సేవ అందించిన కల్లెడ బిపియం బాలే రాజు, పోస్టల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవర్ధన్, రెండో నాగరాజు, వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కానరాని నిఘా నేత్రాలు

- ఉన్న కొన్ని నిఘా నేత్రాలు నిద్రపోయే- రోజుల వ్యవధిలో పెరిగిపోతున్న చోరీలు

- కొరవడుతున్న పోలీస్ పర్యవేక్షణ- బెంబెలెత్తుతున్న మండల ప్రజలు







**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో చోరీలు.. నేరాల సంఖ్యను తగ్గించాలని రెండేళ్ల కిందట ఆగమేఘాల మీద ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సీసీ కెమరాలు) నిద్రపోతున్నాయి. మండలకేంద్రం, గ్రామాలు తేడా లేకుండా చాలాచోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో మండలంలో షాపుల యజమాను లు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వ చ్చి సీసీలను ఏర్పాటు చేశారు. ఈ కెమారాల వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా మూలనపడడంతో ప్రజాప్రతినిధు లు, కొందరు దాతలు చేసిన సహకారమంతా బూడిదలోపోసిన పన్నీరైంది. ఒక్క సీసీ కెమరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూ క్తిని పలు సందర్భాల్లో పోలీస్ అధికారులు చెప్పినా ఆచరణలో విఫలమైంది. దీంతో నిఘా వ్యవస్థ అస్తవ్యస్తమైంది.**రోజు రోజుకు పెరిగి పోతున్న చోరీలు..**మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుస చోరీల ఘటనలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రోజుల వ్యవధిలో వరుసగా మండల కేంద్రంలో రెండు దొంగ తనాలు బస్టాండ్ సెంటర్‌లో ఇంట్లో తెల్లవారు జామున తాళాలు పగులగొట్టి రూ.50 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే స్థానికంగా అల్లూరి సెంటర్లో తాలాన్ని ఒక వైపు కోసి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు 50 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇంకో దగ్గర చిరికి యత్నించగా అక్కడ నగదు లేకపోవడంతో దొంగలు వెళ్లిపోయారు. కల్లెడ గ్రామానికి చెందిన ఆదోండ సాయిలు పని నిమిత్తం సోదరుడితో కలిసి నర్సంపేట మండలం అశోక్ నగర్ కు వెళ్లగా కుటుంబ సభ్యులు స్థానికంగా ఓసారి ఫంక్షన్ కి వెళ్లారు. ఇది అదునుగా భావించిన దొంగలు ఇల్లును గుల్ల చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు.6 లక్షల రూపాయల నగదు 25 తులాల బంగారం దొంగలు దొంగిలించారు. మండలంలో రోజు ఏదో ఒక గ్రామంలో ఇలా జరుగుతూనే ఉన్నాయి ఎవరింట్లో, ఏ షాపులో దొంగలు పడతారని జనాలు భయపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించి దొంగల బెడద నుంచి కాపడాలని మండల ప్రజలు కోరుతున్నారు.**పట్టించుకోని పోలీసు అధికారులు:**ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమంటూ పోలీసుఅధికారులు ప్రకటనలు ఇవ్వడం మనం వింటున్నాం. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిద్రపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడూ చెక్ చేస్తూ వాటి నిర్వహణ చూసేవారు లేక గ్రామాలు, పట్టణాల్లో దొంగతనాలు పెరుగు తున్నాయన్న ఆరోపణలున్నాయి. పోలీసులూ ఆ దిశగా ఆలోచించడం లేదనే విమర్శలూ వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో చాలామంది ముందుకొచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకున్నారు. వాటితో చాలావరకు నేరాలను నియంత్రించగలిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలపై పోలీసులు దృష్టి సారించడం లేదనే ఆరోపణలున్నాయి. పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు.

**సీసీ కెమెరాల నిర్వహణకు పంచాయతీల నుంచి నిధులు ఇవ్వలేము..**

మండలంలో అన్ని గ్రామాల్లో గత పదేండ్లుగా దాతలు ముందుకొచ్చి సీసీ కెమెరాలు, వాటికి సంబంధించిన హార్ట్ డిస్క్‌లు తదితరాలను ఏర్పాటు చేయించారు. సర్పంచ్‌ల పదవీకాలంలో సీసీ కెమెరాలతో నేరాల అదుపుకు కృషి చేశారు. ప్రస్తుతం సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన వచ్చింది. దీంతో సీసీ కెమెరాల నిర్వహణకు పంచాయతీల నుంచి నిధులు ఇవ్వలేమని ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అధికారులు పేర్కొంటూ వాటి నిర్వహణను గాలికొదిలేశారు.

**మరమ్మతు చేయించాలి:**గ్రామాల్లో చాలా రోజులుగా సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. సీసీ కెమెరాలు లేకపోవడంతో గ్రామాల్లో నేరాలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నది. పోలీసు అధి కారులు స్పందించి సీసీ కెమెరాలు లేని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసి పనిచేయని వాటికి త్వరగా మరమ్మతులు చేయించాలి.

**- కత్తుల శ్రీనివాస్ దౌలత్ నగర్ గ్రామస్తుడు**

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం:**పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్వతగిరి మండలంలోని వర్తక సంఘాలు మరియు వర్తకులతో మామునూరు ఏసిపి ఎన్ వెంకటేష్ పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ ,ఎస్సై బి ప్రవీణ్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏసిపి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాల విశిష్టత గురించి షాపు యజమానులతో చర్చించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు డేగ కన్నుల పనిచేస్తాయని నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు సహాయంతో నేరస్తులను గుర్తించడానికి సులువు అవుతుందని తెలియజేసినారు, ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని గుర్తు చేసినారు,షాప్ యజమానులు కూడా సీసీ కెమెరాలు పెట్టుకొనుటకు ఆసక్తి కనబరిచినరని తెలియజేసినారు.

# లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని కలిసాభి షేకం

**లింగాల గణపురం, నవంబర్, 23 (ప్రజాజ్యోతి):** మండలంలో కుందారం గ్రామంలో బిట్ల బాబు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట రెండు రోజు అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి వారికి జలాది మేలుకొలుపు కలిశాభిషేకం పురాణ పారాయణాలు కార్యక్రమాలు నిర్వహించామనికృష్ణమాచార్యులు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.



## శంకుస్థాపన శిలాఫలకం కూలిపోవడంతో రాజకీయ రచ్చ రచ్చ



**కొడకండ్ల, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలో శిలాఫలకం కూలిన ఘటనతో రాజకీయ రచ్చ మొదలైంది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొడకండ్లలో శుక్రవారం మధ్యాహ్నం బయన్న వాగుపై రెండు చెక్ డ్యాంల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, శనివారం తెల్లవారే సమయంలో శంకుస్థాపన శిలాఫలకం కూలి పోయి ఉండడం గమనించిన బాట సారులు చూసి గ్రామంలో తెల్పడం తో ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, సంఘటన స్థలంకు చేరుకొని పరిశీలించారు. అదికార పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఇది ప్రతిపక్ష నాయకుల కుట్ర అని, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు కొందరు రాజకీయ ప్రత్యర్థులు కుతంత్రాలకు దిగుతున్నారని శిలాఫలకాన్ని కూల్చివేయడం వంటి యదార్ధ చర్యలతో అభివృద్ధి వేగం ఆగదని, అభివృద్ధి కార్యక్రమానికి ప్రజల్లో వచ్చిన స్పందన చూసి భయపడిన రాజకీయ ప్రత్యర్థులు రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులతో శిలాఫలకాన్ని ధ్వంసం చేయించడం దుర్మార్గ చర్య అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము మాట్లాడుతూ ఈ చిల్లర రాజకీయం చేయడం మాకు తెలియదని, మీ పార్టీలో గ్రూపు రాజకీయాలతో మీరే కూల్చుకున్నారని, ముందుగా మీ పార్టీని మీరు చక్కబెట్టుకోవాలని, మా నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు సేవ చేయడమే నేర్పాడనీ, శిలాఫలకం నిర్మాణం లోనే నాణ్యత లేదని చెక్ డ్యామ్ నిణ్మానానికి ఏం నాణ్యత ఉంటుందో చూసుకోవాలని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలిసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. ఈ విషయం పై స్థానిక ఎఎస్ఐ ని వివరణ కోరగా సంఘటన స్థలం పిరిశీలించామనీ, ఇరిగేషన్ డిఈ గుర్తు తెలియని వ్యక్తులు శంకుస్థాపన శిలాఫలకం ను కూల్చివేత కు పాల్పడారనీ పిర్యాదు చేయగా ఆయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసామనీ తెలిపారు.

## గౌడ మహాసభలను విజయవంతం చేయాలి

**కేజీకేఎస్ మండల అధ్యక్షుడు నర్మేట శేఖర్ గౌడ్**

**కొడకండ్ల, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 28, 29, 30 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి గీతన్నల రణభేరిలో భాగంగా జరిగే కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభకు గౌడన్నలు భారీగా తరలిరావాలని కల్లు గీత కార్మికుల మండల అధ్యక్షుడు నర్మెట శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం కొడకండ్ల మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్లో మండల అధ్యక్షుడు నర్మెట శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గీతన్నల రణభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం గౌడ్ లకు గత ఎలక్షన్ లలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గౌడ కులస్తుల డిమాండ్ లను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల గౌరవ అధ్యక్షుడు జలగం సోమయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బాల్నే వెంకన్న గౌడ్, గోప అధ్యక్షుడు దయానంద్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు పనస చంద్రమౌళి గౌడ్ , రంగాపురం సొసైటీ అధ్యక్షుడు నల్లమాస సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కత్తి మల్లయ్య గౌడ్, మండల కార్యదర్శి బూరుగు శ్రీనివాస్ గౌడ్ ,నూనెముంతల సోమ నరసయ్య గౌడ్, దండంపెల్లి సోమయ్య గౌడ్, నూనె ముంతలగోపాల్ గౌడ్ ,దండెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఐలా వెంకన్న గౌడ్, వెంకన్న, మల్లేష్, పరశరాములు, వెంకన్న, రాజు కొడకండ్ల మండలం లోని గౌడ కులస్థులు, జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువ మెడికోకు మహా ఆది సేవ సమితి(మాస్)ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**దొంతుల శ్రీనివాస్ మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్**

**టేకుమట్ల నవంబర్ 22 (ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఎలుకాటి అరుణ్ కుమార్(యంగ్ మెడికో)గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ యాదాద్రి భువనగిరి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న వారికి హాస్టల్ వసతి నిమిత్తం ఆరు నెలలకు18 వేల రూపాయలు మహా ఆదిసేవాసంస్థఆధ్వర్యంలో సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ యొక్క మొత్తాన్ని మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ చేతుల మీదుగా ఎలుకటి అరుణ్ వారి తండ్రి ఎలుకటి రాజయ్య కు అందజేశారు. దళిత పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం కోసం ఏర్పడ్డ ఈ సంస్థ ఎంతోమందివిద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో వెన్నంటే ఉండాలని మాస్ సంస్థ మరెన్నో సేవా కార్యక్రమాలు



చేపట్టాలని ఈసహాయాన్ని అందించిన మాస్ సంస్థకుప్రత్యేక అభినందనలు రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాస్ ఏరియా కో ఆర్డినేటర్ చిట్యాల వినయ్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ శ్రీనిధి ప్రాజెక్టు దసారపు సుమన్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్నలతో చీరలు తయారు చేయించాం

**- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల నేతన్నలతో ఇందిరమ్మ చీరలను అద్భుతంగా తయారు చేయించామని రాష్ట్రపంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించి బ్లూ కలర్ చీరలను సెలక్ట్ చేశారని అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం వెంకటాపూర్ మండల పరిధిలోని మహిళా సంఘాలకు రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి శనివారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 195 సంఘాలకు రూ.26 కోట్ల 50లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కును మంత్రి సీతక్క అందచేశారు.అదేవిధంగా వెంకటాపూర్ మండలపరిధి లోని 43మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/షాదీ ముభారక్ చెక్కులను మంత్రి సీతక్క చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మహిళలకు రైస్ మిల్లులను కేటాయిస్తామని స్పష్టం చేశారు.మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. మహిళాసంఘాలు పొదుపుతోపాటుఆర్థికంగాబలోపేతంకావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోడిఆర్డీఓ శ్రీనివాసరావు,ప్రజాప్రతి నిధులు,మహిళా సంఘాల సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు,కళ్యాణ లక్ష్మీ/షాదీ ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉద్యోగి భూకబ్జా రాజకీయం

**-13 ఏళ్లుగా సాగు చేస్తున్న రైతు భూమిపై జిపిఓ కన్ను**

**-ఏసీబీకి ట్రాప్ ఐ పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్న ఉద్యోగిని తొలగించాలని గ్రామస్తుల డిమాండ్.!**

**-వేధింపులు తాళలేక గతంలో బాధితుడు ఆత్మహత్యాయత్నం**

**చెన్నారావుపేట నవంబర్ 22 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేటకు చెందిన చెలుకలపెల్లి రాజు కు చెన్నారావుపేట గ్రామ శివారు సర్వే నెంబర్ 555/1 లో 38 గుంటల భూమి ఉంది. బాధితుడు రాజు తెలిపిన వివరాల ప్రకారం.. తాను తన సొంత భూమిలో 13 ఏళ్లుగా వరి పంట వేసుకొని కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగి అయినా చెలుకలపెల్లి నర్సింహస్వామి మాదన్నపేట జిపిఓ విధులు నిర్వహిస్తూ తన పలుకుబడిని ఉపయోగించి ఒక స్థానిక విలేకరితో చేతులు కలిపి తన భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడు ఈ క్రమంలో నర్సింహస్వామి పలుమార్లు రాజుతో గొడవపడి దాడికి పాల్పడ్డాడు. అంతేకాకుండా 13 ఏళ్లుగా రాజు సాగు చేసుకుంటున్న భూమిని ప్రభుత్వ ఉద్యోగి తప్పుడు వాదనలు చేస్తూ భూమి నాదే అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ వ్యవస్థను తప్పుడు దారి పట్టిస్తూ రాజును మానసికంగా వేధించడం మొదలు పెట్టాడు నర్సింహస్వామి చేస్తున్న రాజకీయాలు మానసిక వేధింపులు భరించలేక గతంలో ఆత్మహత్యాయత్నం కూడా చేసినట్లు రాజు కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ



ఉద్యోగి ఒక రైతు ప్రాణం తీసే స్థాయికి దిగజారడం దారుణం అంటూ గ్రామస్తులు అన్నారు. భూకబ్జా దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న చెలుకలపెల్లి నర్సింహస్వామి గతంలో ఏసీబీకి ట్రాప్ అయ్యాడని అతనిపై పోలీస్ స్టేషన్లో కూడా పలు కేసులు ఉన్నాయని గ్రామస్తులు గుర్తు చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తిని ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తిని పదవిలో కొనసాగించడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి అక్రమాలకు పరోక్షంగా మద్దతిస్తున్నట్లు భావించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఈ విషయంపై విచారణ చేసి నర్సింహస్వామి పై ఉద్యోగ తొలగింపు చర్యలు తీసుకొని బాధిత రైతు చెలుకలపెల్లి రాజు కు న్యాయం చేయాలని చెన్నారావుపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# వరంగల్ కాశిబుగ్గలో దారుణం

- **మద్యం మత్తులో కన్నతల్లినే కొట్టి చంపిన కసాయి కొడుకు**
- **ఆ వెంటనే పరారైన నిందితుడు**
- **ఘటనా స్థలాన్ని సందర్శించిన ఇంతజార్ గంజ్ సిఐ షుకూర్**
- **కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు**



**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** మద్యానికి బానిసై డబ్బుల కోసం ఓ ప్రబుద్ధుడు కన్నతల్లినే కొట్టి చంపి పరారైన ఘటన నగరంలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశీబుగ్గలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాశీబుగ్గ ఓ సిటి రోడ్ రాముల వారి వీధిలో నివాసం ఉంటున్న కూరపాటి వెంకటమ్మ(65) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు కాగా, అందరికీ వివాహాలు అయి ఎవరికి వారు తమ కుటుంబాలతో జీవిస్తూ ఉన్నారు. పెద్ద కొడుకు రాజు(48) ఆటో నడుపుతూ మద్యానికి బానిస కావడంతో గత 15 సంవత్సరాల క్రితం అతడి భార్య అతడిని వదిలి పిల్లలతో సహా వెళ్లి తన తల్లిగారి ఇంటి వద్ద నివాసం ఉంటుంది. మద్యానికి బానిస అయిన రాజు ఆటో నడపగా వచ్చే డబ్బులతో నిత్యం మద్యం సేవిస్తూ డబ్బులకోసం వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిని అకారణంగా మద్యం మత్తులో కొట్టేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చి తన తల్లిని ఇష్టం వచ్చినట్లు కొట్టగా, అపస్మారక స్థితిలో ఇంటి ఆవరణలో పడిపోయింది. అనంతరం నిందితుడు రాజు అక్కడనుండి తప్పించుకొని పారిపోయినాడు. శనివారం మృతురాలి ఇంటి ప్రక్కన ఉండేవారు వెంకటమ్మ అపస్మాకస్థితిలో ఉండడం గమనించి ఆమె చిన్న కొడుకు కూరపాటి కుమారస్వామి(42) కి సమాచారం అందించారు. వెంటనే కుమారస్వామి వచ్చి తన తల్లిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి పిలిపించగా, సిబ్బంది వచ్చి వెంకటమ్మ ను పరీక్షించి చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఇట్టి విషయంలో మృతురాలు చిన్న కొడుకు కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్ ఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ మృతురాలు చిన్న కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన లింగాపురం కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట నవంబర్ 23 (ప్రజా జ్యోతి):** మృతురాలి కుటుంబానికి లింగాపురం కాంగ్రెస్ నాయకులు బియ్యం అందించారు..లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పసునూటి నాగేష్,స్వామి, పర్శరాములు తల్లి పసునూటి ఎలిషా కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అదేశాల మేరకు లింగాపురం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు1 క్వింటాల్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి గౌడ్,తప్పేట సూరయ్య,ముదిగొండ చంద్రమౌళి,నమిండ్ల రాజు, నమిండ్ల నర్సయ్య,ముదిగొండ పోషయ్య,పసునూటి బాబు, పసునూటి రమేష్,మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# నేడే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష జనగామ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

**జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :**
జనగాం జిల్లాలో నేడు (ఆదివారం) నిర్వహించబడనున్న ఎన్.ఎం.ఎం.ఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి పింకేశ్ కుమార్ శనివారం ప్రకటించారు. జిల్లాలో మొత్తం 729 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 04 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జనగామ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జనగామ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల స్టేషన్ ఘన్‌పూర్ లలో ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. పరీక్ష కోసం అవసరమైన పర్యవేక్షణ సిబ్బంది, తాగునీటి సదుపాయం, ఫర్నిచర్, భద్రతా ఏర్పాట్లు, వైద్య సహాయాన్ని పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా పరీక్షల నిర్వహణ సహాయ అధికారి ఏ. సి. జి. టి. రవికుమార్ పరీక్షా కేంద్రాల ఏర్పాట్లు,



సన్నాహాలు, లాజిస్టిక్స్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందుగా తప్పనిసరిగా హాజరవాలని, అడ్మిట్ కార్డ్ పరీక్ష ప్యాడ్, బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధితం అనే విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

**బిఆర్ఎస్ నాయకులు**

**టేకుమట్ల నవంబర్ 22 ప్రజాజ్యోతి న్యూస్ :**
మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన తెడ్ల శ్రీకాంత్ మరియు సోమనపల్లి గ్రామానికి చెందిన పాముకుంట్ల నర్సయ్యఇటీవల అనారోగ్యంతో మరణించగా వారిచిత్ర పటాలకుపూలమాలవేసినివాళలుఅర్పించివారికుటుంబసభ్యులను పరామర్శించిఎల్లవేళలాఅండగాఉంటామని మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సాహయం అందించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి,వైస్ఎంపీపీ పోతనవేన ఐలయ్య, మండల నాయకులు ఆది రఘు,బందెల నరేష్,మాజీ సర్పంచ్ ఉద్ధమారి మహేష్,మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి,గీరవేణి



భాస్కర్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ రామచందర్, రామ దేవేందర్,బండ బిక్షపతి,దానవేణి రాజు,మేకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ భూముల్లో అక్రమ తవ్వకాలు అధికారులు స్పందించాలి

**తేజావత్ వాసు నాయక్ డిమాండ్**

**నర్సంపేట/ నవంబర్ 22( ప్రజా జ్యోతి ):**
నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా ఏజెన్సీ పరిధిలో చట్టాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న మట్టి అక్రమ రవాణాను తక్షణమే ఆపాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. 1/70 పిసా చట్టం అమల్లో ఉన్నప్పటికీ కెనాల్ కట్టలు తవ్వి మట్టిని పట్టణాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఐటిడిఏ పిఓ, ఎస్సార్ఎస్పీ, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కోరారు. ఎమ్మార్వో. ఆర్డీవో అండతో మట్టి మాఫియా పెచ్చరిల్లిందని విమర్శించిన ఆయన అక్రమ రవాణా నిలిపివేయకపోతే భారీ రాస్తారోకో, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాటోత్ బండారం నాయక్,



జాటోత్ బాలాజీ నాయక్, లూణావత్ శ్రీనివాస్ నాయక్, నునావత్ పవన్ నాయక్, లాకావత్ బాబ్జి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్లు: తరిగొప్పుల విద్యార్థుల దేశభక్తి గీతాలాపన

**తరిగొప్పుల నవంబర్ 22 ప్రజాజ్యోతి:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులచే సామూహిక వందేమాతరం గీతాలాపన జరిగింది. ఈ



నిలిచిందని చెప్పారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని దాస్య శృంఖలాలను తెంచేందుకు చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం వారికిచ్చే నిజమైన నివాళి

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వందేమాతరం గేయం యొక్క విశిష్టత, గొప్పతనం, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దీనిదైన ప్రేరణాత్మక పాత్రను వివరించారు. వందేమాతరం నినాదం దేశభక్తి, దేశ ఐక్యతకు ప్రతీకగా

అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్, ఏడెల్లి రాం, నరసింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్ని రాజు, చిలువేరి వెంకటేష్, రమేష్, రాజకుమార్, నాగభూషణం, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో పురోగతి కనిపించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- రెవిన్యూ అధికారుల(ఆర్ ఐ) తో పన్ను వసూళ్ల పై సమీక్ష**



**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):**
పన్నుల వసూళ్లలో పురోగతి కనిపించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో రెవిన్యూ అధికారులు(ఆర్ ఐ)లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లతో పాటు ట్రేడ్ లైసెన్స్, కమర్షియల్ ప్రకారం ఉన్నట్లయితే పరిశీలించాలని, రెసిడెన్షియల్ అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న వారిని గుర్తించి పునః పరిశీలన (రివిజన్) చేయాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ఆర్ ఐ లకు సూచించిన పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పన్ను వసూళ్ల తర్వాత పునః పరిశీలన సరి కాదని పన్ను వసూళ్ల అనంతరం రివిజన్ చేస్తే పన్నులు చెల్లించే అవకాశం సన్నగిల్లె అవకాశం ఉంటుందని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ పొందిన వారందరూ ఆస్తి పన్నులో ట్రేడ్ గా నమోదయిందా, రెసిడెన్స్ గా నమోదయిందా గుర్తించాలని, ఒకవేళ కమర్షియల్ గా నమోదు అయి ఉంటే కమర్షియల్ కింద పరిగణించేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రవీందర్, పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్ ఓ లు, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# చీరల పంపిణీ కార్యక్రమం



**వరంగల్ కలెక్టరేట్ 22(ప్రజా జ్యోతి) :**
హనుమకొండ లోని డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో వరంగల్ జిల్లాకు సంబంధించి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం హైద్రాబాద్ నుండి పాల్గొని వర్చువల్ గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, టెక్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డి ఆర్ డి ఓ, సెర్ఫ్ అధికారులు, సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన డీ.ఆర్ ప్రవీణ్ కుమార్

**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు గుట్ట వద్ద ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న ఆస్తుల రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు మరియు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు రికార్డులను ఆన్లైన్ చేయాలని సూచించారు. సాధారణ తనిఖీలలో భాగంగానే ఫోర్ట్



వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించినట్లు డీఆర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ వెంకట్ లాల్ మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా టీఎన్జీఓ యూనియన్ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్ అధ్యక్షతన నగరంలోని అలంకార్ జంక్షన్లోని టిఎన్జిఓ భవనంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్నీ శాఖల ఉద్యోగులు, తాలుకా యూనిట్ల బాధ్యులు, వివిధ శాఖల ఫోరం బాధ్యులు, తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి మరియు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని మరియు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఏ లను వెంటనే ప్రకటించాలని మరియు నగదు రహిత చికిత్స లను అందించాలని తీర్మానించడం జరిగింది. అదేవిధంగా జిల్లాలోని అందరూ ప్రభుత్వ ఉద్యోగులు టీఎన్జీఎస్ సభ్యత్వము తీసుకోవాలని తద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవ చేసేవారని, కావున ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ పెద్దలు సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 28న నిర్వహించే టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల సాధన సభకు ఉమ్మడి




జిల్లాలోని అందరూ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ హాజరై సభను విజయవంతము చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ గజ్జెల రామ కిషన్, కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమానాయక్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సాంబయ్య, కార్యదర్శి భాను, పెన్షనర్ల సంఘ బాధ్యులు ధర్మరాజు, జోగిరెడ్డి అంగన్వాడీ టీచర్ల జిల్లా అధ్యక్షురాలు మేక అనిత కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు, రాజు, వంశీధర్ బాబు, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు, సతీష్, రజనీకాంత్, గంగాధర్, చిరంజీవి, గణేష్, మెడికల్ ఫోరం అధ్యక్షులు నాగిరెడ్డి మరియు వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్, సురేష్ రెడ్డి, దేవేందర్, శ్రీనివాస్, శరత్, వివిధ ఫోరమ్ ల బాధ్యులు అనిల్, జోసఫ్, వినోద్, పృధ్వి, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర ఉప అధ్యక్షురాలు మనీలా, జిల్లా ఉపాధ్యక్షులు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా చేపట్టాలి

**- నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్**

**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ కోరారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య మరియు దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లకు వినతి పత్రం పంపుతూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని గతంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో దాదాపు 20 రోజుల ముందు నుండే దివ్యాంగులకు ఆటల పోటీల



కార్యక్రమాలు నిర్వహించడం జరిగేది. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరిగేది. ఆ తదుపరి గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3న ఘనంగా సన్మానించి బహుమతులు ఇవ్వడం జరుగుతుండేది. కానీ ఇప్పుడు ఇంతవరకు దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం చాలా బాధాకరం. సమయం చాలా తక్కువగా ఉంది. కావున ఇప్పటికైనా వెంటనే బడ్జెట్ కేటాయించి దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం తరపున కోరుతున్నట్లు ఎండి అజీమ్ తెలిపారు.

# పర్వతగిరి లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**వరంగల్ కలెక్టరేట్ 22(ప్రజా జ్యోతి) :** పర్వతగిరి ఎంపీడీవో కార్యాలయం నందు పర్వతగిరి మండల పరిధి లోని గ్రామాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట కె ఆర్ నాగరాజు తో కలసి ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్



మార్నేని రవీందర్ రావు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ రామిరెడ్డి, తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ శంకర్, మహిళా సంఘాల మండల అధ్యక్షులు స్వప్న, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'సత్యసాయి' శతజయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలను వల్లంపట్ల సత్యనారాయణ ప్రమీల దంపతుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నగరంలోని శివనగర్ లో సత్యసాయి భజన మండలి అధ్వర్యంలో సత్యసాయి చిత్రపటానికి పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్, న్యాయవాది శామంతుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సత్యసాయి సేవలను, ప్రేమ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. మానవత్వం, దయ, ప్రేమ ప్రతి వ్యక్తి కలిగి ఉండాలని బోధించారని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట సంపత్ కుమార్, మనోజ్ కుమార్ గౌడ్, రాంచంద్ర రెడ్డి, కుమార్, వరలక్ష్మి, రజని, ఉషశ్రీ, జయ, రమ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- స్వీపింగ్ మిషన్ ల పనితీరును స్వయంగా పరిశీలన**

**వరంగల్ సిటీ, నవంబర్ 22(ప్రజాజ్యోతి):** పట్టణ నిరాశ్రయుల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. పట్టణ నిరాశ్రయులను గుర్తించడానికి కొనసాగుతున్న సర్వేతో పాటు రాత్రి కొనసాగుతున్న స్వీపింగ్ మిషన్ ల పనితీరును పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ నిరాశ్రయులను గుర్తించడానికి సర్వే కొనసాగుతున్న దృష్ట్యా హన్మకొండ చౌరస్తా, వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో కమిషనర్ సర్వే నిర్వహణ తీరును పరిశీలించి మాట్లాడుతూ ఎలాంటి ఆవాసం లేకుండా ఉన్న వారిని సర్వేలో నమోదు చేయడంతో పాటు బల్దియా నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్ లకు తరలించాలని అధికారులను ఆదేశించిన కమిషనర్ ప్రతాప్ నగర్ లో గల నిరాశ్రయ కేంద్రాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. స్వీపింగ్ మిషన్ ల పనితీరును పరిశీలించి మాట్లాడుతూ సంవత్సరం 6 నెలల కాలం నుండి స్వీపింగ్ మిషన్లు పని చేయకపోవడం వల్ల ఇంజనీరింగ్ విభాగం వాళ్లు వాటికి మరమత్తులు పూర్తి చేసి ఇటీవల ఇతర ఏజెన్సీ కి టెండర్ జారీ చేసిన నేపథ్యంలో వాటి పని తీరును తెలుసుకోవడానికి కమిషనర్ శుక్రవారం రాత్రి క్షేత్రస్థాయిలో మిషన్ ల పనితీరును పరిశీలించి స్వీపింగ్ మిషన్ల సామర్థ్యం పెంచాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంబడి రాత్రి వేళలో సిబ్బంది నిర్వహిస్తున్న స్వీపింగ్ తీరును పరిశీలించి మాట్లాడుతూ రాత్రి వేళలో దుకాణ దారులు చెత్తను బయట వేయకుండా చూడాలని, వారు ఏర్పాటు చేసుకున్న డబ్బా లోనే చెత్తను వేసి బల్దియా కు అందించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం పై ఒక రోజు అవగాహన సదస్సు



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబరు 22 (ప్రజాజ్యోతి) :** జిల్లా పరిశ్రమల కేంద్రం జనగామ, ఎంటర్ ప్రైనర్ షిప్ డెవలప్మెంట్ సెంటర్ ల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం మీద ఒక రోజు అవగాహన సదస్సు జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించడం జరిగింది. జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ శివకృష్ణ పాల్గొని ముఖ్యాంశాలు వివరించారు. ముద్ర యోజన ప్రాధాన్యత, లక్ష్యాలు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ట్రైనర్ మనోజ్ కుమార్ ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి ముద్ర యోజన చిన్న, సూక్ష్మ వ్యాపారుల కోసం రూపొందించిన అత్యంత ప్రయోజనకరమైన పథకం అని చెప్పడం జరిగింది. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి ముద్ర యోజన పథకం శిశు, కిశోర్, తరుణ్ విభాగాల్లో రుణాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, ప్రాసెస్, బ్యాంకుల పాత్రను పేర్కొంటూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువత, మహిళలు, చిన్న వ్యాపారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని, స్వయం ఉపాధిని ప్రోత్సహించడంలో ఈ యోజన కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఇంట్రెప్రెనర్షిప్ డెవలప్మెంట్ సెంటర్ మేనేజర్ చీటూరి సతీష్, అసిస్టెంట్ మేనేజర్ వి. ఫిలిఫ్ ఔత్సాహిక యువత, చిన్న వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఎస్టి ఆశ్రమ పాఠశాల (హాస్టల్) ని నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ స్టడీ అవర్లో ఉన్న విద్యార్థులను తనదైన రీతీలో చమత్కరిస్తూ విద్యార్థులను ఆయా పార్టీ పుస్తకాల్లో ఉన్న పాఠాలోని ప్రశ్నలను విద్యార్థులకు సంధించారు... సమాధానం తెలుపని విద్యార్థుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత సబ్జెక్టు టీచర్లు విద్యార్థులకు మంచి బోధనను అందించాలని సూచించారు.విద్యార్థులు వారి సమస్యలను ఎమ్మెల్యేగా తెలుపగా వెంటనే పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 200 రగ్గులు,దుప్పట్లు,బెడ్ షీట్లు సొంత ఖర్చులతో అందజేస్తానని తెలిపారు. హాస్టల్ లో గ్రంథాలయం,కంప్యూటర్ ల్యాబ్, బంక్ బెడ్స్, స్టడీ సిట్టింగ్ టేబుల్స్, బాత్రూంలు సరిగ్గా లేవని, బిల్డింగ్ కురుస్తుందని విద్యార్థులు తెలుపగా.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**



**చెన్నారావుపేట నవంబర్ 22( ప్రజా జ్యోతి) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తెలిపారు.చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం జరిగిన మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పథకంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరల పంపిణీకి చెన్నారావుపేట మండలాన్ని మొదటగా ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి, అలాగే మహిళా సంఘాలలో లేనివారికి కూడా చీరలను పంపిణీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, సొంత ఇంటి పథకం వంటి ప్రజల అవసరాలకు ఉపకరించే పథకాలను తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ ఇల్లు సొంత ఇంటి కల లబ్ధిదారులకు మంజూరు



**ఎల్కతుర్తి నవంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు మండ సరోజన ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది. లబ్దిదారురాలు,మండ సరోజన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తనకు సొంత ఇంటి కల నెరవేరిందని తమకు ఇందిరమ్మ ఇల్లు రావడంపై రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ కమిటీ కి ఇందిరమ్మ కమిటీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ నాయకులు హాజరైనారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమళ్ల రంజిత్ రెడ్డి, ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు,శనిగరం వెంకటేష్, హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పుల్లూరి శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ,సుమన్ గౌడ్, మండ వెంకటేశ్వర్లు నార్లగిరి మొగిలి,నార్లగిరి నర్సింగం,మండ రాజయ్య,గౌడ సంఘం అధ్యక్షులు,మండ సారంగం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండ,ఆనందం, పుల్లూరి నర్సింగరావు, చదిరం రాజు, చదిరం జ్యోతి, గ్రామ కార్యదర్శి, శ్రీనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే గొప్ప సంకల్పం- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,**



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళ్ళాలనీ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలోని యంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి డిఆర్డివో పిడి రామ్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ హిందు సంస్కృతి సంప్రదాయం తెలంగాణ ఆడపడుచులకు ఆత్మ గౌరవం తెలంగాణ ఆడ బిడ్డలకు అన్న తమ్ముళ్ళు పెట్టె సారేగా బావించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందికి చీరల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే గోప్ప సంకల్పం సియం రెవంత్ రెడ్డి దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ మార్నేని రవిందర్,మామునురు ఏసిపి వెంకటేష్,వివో అధ్యక్షులు స్వప్న, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్,స్థానిక తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపిడిఓ శంకర్ నాయక్,ఎపియం రాజీర్, ఎస్సై ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లతో పాటు వివిధ శాఖల అధికారులు మహిళా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్22, (ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వ సభ్య సమావేశం బుధవారం సుబేదారి లోని సమీకృత కార్యాలయ భవనం (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్) లో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు %ఁ% జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు నిర్ణయించబడింది.ఈ నేపథ్యంలో, సర్వ సభ్య సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణపై చర్చించడానికి ఈ రోజు రెడ్ క్రాస్ భవన్లో చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశంలో సర్వ సభ్య సమావేశం విజయవంతంగా నిర్వహించడంపై, అలాగే రెడ్ క్రాస్ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డాక్టర్ మాగంటి శేషమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇంటింటికి ఇందిరమ్మ చీరలు పంపిణీ
- ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని,ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళల ఉన్నతి,తెలంగాణ ప్రగతి అని,మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీలేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు.శనివారం ములుగు వెంకటాపూర్,గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకరలతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు 46 కోట్ల 50 లక్షల రూపాయల ఋణాల చెక్కును అందజేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముభారక్ చెక్కులను మంత్రి సీతక్క అందజేశారు.అనంతరం గోవిందరావుపేట మండలం లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు 29 కోట్ల86 లక్షల 50 వేలరూపాయల ఋణాల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు.అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు 8 కోట్ల రూపాయల ఋణాల చెక్కును మంత్రి సీతక్క అందజేశారు.అనంతరం తాడ్వాయి మండల పరిధి లోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/షాదీ ముభారక్ చెక్కులను మంత్రి సీతక్క అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలు ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులో ఉన్న ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదేతరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు 25 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు.ఆకాశంలో సగ భాగం మహిళలే ఉండగా మన నియోజకవర్గాలలో సైతం సగభాగం మహిళలు ఉన్నారని అన్నారు.తనకు సోదరులు ఎవరు లేరని ములుగు నియోజకవర్గంలోని మహిళలు,పురుషులే అక్క చెల్లెలు,అన్నదమ్ములని, నియోజకవర్గమే తన కుటుంబమని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీలోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నాము అని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.ప్రస్తుతం తెలంగాణలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని,రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందికి పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని, అటెండర్ నుండి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పనిచేస్తున్నారని అన్నారు.వార్డ్ మెంబర్ నుండి మంత్రులుగా,రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని , గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్టంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకు పోతుందని తెలిపారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదేవిధంగా మహిళా సంఘం సభ్యులకు అదే బస్సులకు యజమానులు కూడా చేసిందని,మహిళలకు పెట్రోల్ బంకులు,ఇందిరాశక్తిక్యాంటీన్ వడ్డీ లేని రుణాలు,ఈవెంట్ మేనేజ్మెంట్ వంటి సుమారు 20 నుండి 25 రకాల వ్యాపారాలను మహిళలకు అందుబాటులోకి తీసుకు వచ్చామని పేర్కొన్నారు. తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి,పిఏసి ఎస్ చైర్మన్లు సత్తిరెడ్డి, రాములు,డిఆర్డీఓ శ్రీనివాస్ రావు,ఏపిడి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సమయ పాలన పాటించని అధికారులు

**బిజెపి మండల అధ్యక్షులు కోరుకొప్పుల నాగేష్ గౌడ్**




**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 22**

జఫర్ గడ్ మండలం లోని ప్రభుత్వ కార్యాలయలలో కొన్ని శాఖలలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది రైతుల నుండి కొన్ని ఫిర్యాధులు రావడం తో ఏ వో కార్యాలయం కి వెళ్లడం జరిగింది మేము 11:30 కి వెళ్లడం జరిగింది అప్పటికి కూడా ఇంకా కార్యా లయం తలుపులు మూసి ఉన్నాయి సంబంధిత అధికారులు కూడా ఎవరు రాకపోవడం గమనార్హం మండలం వ్యాప్తం గా పంట నష్టం అంచనా వేయడం లో అధికారులు విఫలం అయ్యారు. అధికారులు కూడా ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా ప్రతినిధుల కోసం పనిచేస్తున్నారు మొక్కు బడిగా రైతు ప్రయోజన కార్యక్రమాలకు అధికారులు హాజరు కావడం వాళ్ళు రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదు కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అనేక కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయడం లో చాలా వరకు ఏ వో అధికారులు అలసత్వం చూపిస్తున్నారు కేంద్ర సహకారం సబ్సిడీ తో అదిస్తున్న డ్రోన్ లు డ్రిప్ లు మల్చింగ్ పందిరులు ఎక్కడ కూడా రైతులు ఉపయోగించినట్టు లేదు రైతుల ప్రయోజనం కోసం మాత్రమే అగ్రికల్చర్ కార్యాలయం ఉంది అని అధికారులు గుర్తుంచుకోవాలి ఇలాగే ఉంటే జనగామ కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి బూత్ అధ్యక్షులు కోతి భాస్కర్ పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యేకు తెలంగాణ ఉద్యమకారుల వినతిపత్రం

**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**



**పర్వతగిరి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండల కేంద్రంలో ఇంద్ర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం తదనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజుకు తెలంగాణ ఉద్యమకారుల పోరం తరపున వినతి పత్రం అందించారు. గత ఎలక్షన్ సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉద్యమకారుల సమస్యలను త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఉద్యమకారుల అందర్నీ కాంగ్రెస్ ప్రభుత్వం కడుపులో పెట్టి చేసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉందని త్వరలో ఉద్యమకారుల సమస్యను పెద్దలకు తెలియజేస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ ముదురుకోల నాగరాజు, కత్తుల శ్రీనివాస్, గఫార్, గరుగు రాజు, నాగుల రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.